11)సాళంగనాట / తోడి

ప|| అన్నిటి కెక్కుడుయీని హరియిచ్చేది | మన్నించువానికంటే మఱి లేరు దొరలు ||

చ|| తగుబ్రహ్మలోకముదాకా నెక్కిచూచిన | మగుడ బుట్టేలోకాలే మనుజులకు |
తెగ యిచ్చే యింద్రాదిదేవతలవరములు | యెగువదిగువలను యీసందివే ||

---



---

చ|| మాయలోన బుట్టేది మాయలోన బెరిగేది | కాయదారులకు నెల్లా గలిగినదే |
సేయరానిపుణ్యమెల్లా జేసి గడించుకొనేది | చాయల బహురూపపుసంసారమే ||

చ|| చెడనివైకుంఠ మిచ్చు జేటులేనిపర మిచ్చు | వెడమాయ బెడబాపు విష్ణు డితడే |
యెడయక శ్రీవేంకటేశుడై వున్నాడు వీడె | జడియ కితడే కాచు శరణంటే జాలును ||